# సివిల్ సర్వీసెస్ పై అవగాహన సదస్సు






ఎమ్మిగనూరు పట్టణం లోని స్థానిక శ్రీ మహాయోగి లక్ష్మమ్మ ప్రభుత్వ డిగ్రీ కలాశాలలో తేదీ:26/07/2024 న కెరీర్ గైడెన్స్ సెల్ అధ్వర్యం లో విష్ణు IAS, హైదరాబాద్ కోచింగ్ సెంటర్ వారిచే సివిల్స్ మరియు యుపిఎస్సి పరీక్షలకు సంబందించి ఉచిత అవగాహన సదస్సు

నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.మహబూబ్ బాషా గారు మాట్లాడుతూ డిగ్రీ విద్యార్థులకు 110 రకాల అవకాశాలు ఉన్నాయని ముఖ్యంగా సివిల్స్ మరియు గ్రూప్స్ వంటి సర్వీసెస్ పైన దృష్టి పెట్టి వాటి కొరకు డిగ్రీ నుండే కసరత్తు మొదలు పెట్టాలని సూచించారు. విష్ణు IAS కోచింగ్ సెంటర్ అధ్యాపకులు శ్రీ యోగీ గారు మాట్లాడుతూ శ్రీ రాచోటి రామయ్య గారు స్థలం దానం చేసిన ఈ కళాశాలలో ఎందరో విద్యార్థులు చదివి ఉన్నత స్థానాలకు వెళ్లారని గుర్తు చేశారు. అదేవిధంగా సివిల్ సర్వీసెస్ అనేవి ప్రజలకు సేవను అందించడానికి ఉత్తమమైన మార్గలని, ఇప్పటి వరకు ఎందరో IAS లు IPS లు కూడా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చి ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో చదివే సేవలు అందిస్తున్నారని విద్యార్థులకు వివరించారు. అలాగే శ్రీ మహాయోగి లక్ష్మమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఆన్లైన్ ద్వారా సివిల్ సర్వీసెస్ కోచింగ్ చెప్పే ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కెరీర్ గైడెన్స్ సెల్ ఇన్చార్జి శ్రీ రాజశేఖర్,అధ్యాపకులు Dr.సుశీలమ్మ, Dr. క్రాంతి కుమార్, Dr. కిరణ్ కుమార్ గౌడ్, తిప్పేస్వామి, లక్ష్మన్న గారు తదితరులు పాల్గొన్నారు.

ఇట్లు

ప్రిన్సిపాల్

శ్రీ మహాయోగి లక్ష్మమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల.